
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
నాగర్‌కర్నూల్
జిల్లా వార్తలు
గురువారం 2 మే 2024





మహబూబ్‌నగర్‌లోని వ్యవసాయ గోదాం నుంచి ఎరువులు తీసుకెళ్తున్న రైతులు(ఫైల్)



వనపర్తిలో నీళ్లు తాగుతున్న బాలిక

రెడ్ అలర్ట్

నిప్పులు కురిపిస్తున్న భానుడు

- వడ్డేపల్లి, ధరూర్, ఇటిక్యాల, సీసీ కుంటలలో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రెడ్‌జోన్‌కు దగ్గర ఉమ్మడి జిల్లా ఎండలు
- వడదెబ్బతో ఒకరి మృతి



మహబూబ్‌నగర్‌లో స్కార్ఫ్ కట్టుకొని వెళ్తున్న మహిళ



మహబూబ్‌నగర్‌లో మధ్యాహ్నం వేళ నిర్మానుష్యంగా కనిపిస్తున్న క్లాక్ టవర్ చౌరస్తా

మహబూబ్‌నగర్/నారాయణపేట/తెలకపల్లి/నాగర్‌కర్నూల్ టౌన్/గద్వాల/వనపర్తి అర్బన్, మే 1 : ఉమ్మడి పాలమూరు జిల్లా నిప్పులకొలిమిలా మారుతోంది. బుధవారం నాలుగు మండలాల్లో 45 డిగ్రీలను దాటి ఉష్ణోగ్రతలు నమోదై రెడ్‌జోన్ పరిధిలోకి వెళ్లాయి. మిగతా జిల్లా మొత్తంకూడా 42 డిగ్రీల నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడి ప్రతాపానికి చాలామంది ఇళ్లకే పరిమితమవుతున్నారు. బయటకు వెళ్ళి 11 గంటలకే ఇంట్లోకి చేరుతున్నారు. ఇక మిట్ట మధ్యాహ్నం 12 నంచి 4 గంటల వరకు రోడ్లపై తిరిగే పరిస్థితి లేదు. వడగాడ్పులు, ఉబ్బరంతో చెమటలు ధారలా కారుతున్నాయి. చాలామందిలో మాడు పగిలి తలనొప్పి, డీహైడ్రేషన్ వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఎండల్లో బయటకు రాకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇంట్లో ఉన్నా దాబా ఇళ్లలో వేడిని తట్టుకోలేకపోతున్నారు. ఎక్కడైనా చెట్టు నీడ ఉంటే అక్కడ జనాలు సేదదీరుతున్నారు.

- జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లిలో 45.6, ధరూర్‌లో 45.3, ఇటిక్యాలలో 45.1 డిగ్రీలు నమోదు కాగా గద్వాలలో 44.8. కేటీదొడ్డిలో 44.5, అయిజలో 44.1, అలపూర్‌లో 43.8, మల్దకల్‌లో 43.5, రాజోలిలో 43.2, గట్టులో 42.3, ఉండవెల్లిలో 42.1, మానవపాడులో 41.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.
- మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలో 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. బాలానగర్‌లో 44.9 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 44.4, అడ్డాకుల, మహబూబ్‌నగర్ రూరల్ మండలాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నవెూదైంది. జడ్చర్ల, కౌకుంట్లలో 43.9, దేవరకద్రలో 43.6, కోయిలకొండలో 43.4, నవాబ్‌పేటలో 43.4, మిడ్జిల్‌లో 43.1 డిగ్రీలు నమోదైంది.
- నాగర్‌కర్నూలు జిల్లా వంగూరు మండలంలో 44.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. వెల్దండలో 44.4, బిజినేపల్లిలో 44.1, కల్వకుర్తిలో 43.6, ఉప్పునుంతలలో 43.1, కోడేరులో 43.1, పెద్దకొత్తపల్లిలో 43.0, కొల్లాపూర్‌లో 42.9, అచ్చంపేటలో 42.7, నాగర్‌కర్నూల్‌లో 42.6, పెంట్లవెల్లిలో 42.5, లింగాలలో 42.3, చారకొండలో 42.1, తిమ్మాజిపేటలో 41.4, పదరలో 40.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం కేతేపల్లిలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆత్మకూర్ 44.3, కొత్తకోట, 44.2, పెద్దమందడి 44.0, చిన్నంబావి, అమరచింత 43.7, ఘనపూర్ 43.5, పెబ్బేరు 43.3, వనపర్తి, గోపాల్‌పేట 43.2, మదనాపూర్ 42.2, రేవల్లి 41.2, డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.
- నారాయణపేట జిల్లా మక్తల్, నర్వలో 43 డిగ్రీలు, కోస్గి, కృష్ణలో 42 డిగ్రీలు నమోదైంది.



వనపర్తిలో ఎండకు తలలపై తువాల, చేతి రుమాలు వేసుకొని వెళ్తున్న వ్యక్తి, బాలిక



వనపర్తి బస్టాండ్‌లోని చలి వేంద్రం వద్ద నీళ్లు తాగుతున్న ప్రయాణికులు



భూత్పూర్ మండలం తాటికొండ శివారులోని బావిలో ఈత కొడుతున్న యువకులు



వనపర్తి జిల్లా కేంద్రంలో ఎండకు చిన్నారి తలపై కప్పిన స్కార్ఫ్

వడదెబ్బతో తెలంగాణ ఉద్యమ నాయకుడి మృతి

నాగర్‌కర్నూలు జిల్లా తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన సూర్య వెంకటేశ్వర్‌గౌడ్(58) మంగళవారం రాత్రి వడదెబ్బకు గురై హఠాన్మరణం పొందారు. ఆసుపత్రికి తరలించినా లాభం లేకుండాపోయింది. తెలంగాణ ఉద్యమ సమయంలో తన కూతురు పెళ్లి కార్డుపై తెలంగాణ ఉద్యమానికి చెందిన గుర్తులు, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నేత ఫొటోలు పెట్టడంతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాడు. ఆ సమయంలో ఇతర పార్టీలు అతన్ని నిలువరించడానికి ప్రయత్నించినా ఏమాత్రం బెదరకుండా తెలంగాణ ఉద్యమ పోరాటంలో, తెలంగాణ వచ్చేంత వరకు పోరాటం తన అనుచరులతో కొనసాగించాడు. అలాంటి ఉద్యమ నేత హఠాన్మరణానికి గురి కావడంతో తెలకపల్లి ప్రాంత ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంకటేశ్‌గౌడ్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

సాగుకు సన్నద్ధం

- మహబూబ్‌నగర్ జిల్లాలో వానాకాలం పంటల ప్రణాళిక సిద్ధం
- 3,21,523 ఎకరాల్లో పంటలు సాగవనున్నట్లు అంచనా
- ఎరువులు, విత్తనాల కోసం ప్రతిపాదనలు

పాలమూరు, మే 1: మహబూబ్‌నగర్ జిల్లాలో వానాకాలం సాగు కోసం వ్యవసాయ శాఖ అధికారులు యాక్షన్ ప్లాన్ ఖరారు చేశారు. మొత్తం 3,21,523 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని అంచనాకు రాగా అందుకు కావాల్సిన ఎరువులు, విత్తనాల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఈ నెల నుంచి వాటిని అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

1,70,445 ఎకరాల్లో వరి సాగు

జిల్లాలో వానాకాలంలో మొత్తం 3,21,523 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేశారు. గత వానాకాలంలో 3,45,634 ఎకరాల్లో పంటలు వేశారు. ఇప్పుడు వచ్చే వానాకాలంలో 1,70,445 ఎకరాల్లో వరి పంట సాగవుతుందని అంచానా వేశారు. అంటే మొత్తం సాగులో 60 శాతం మేర వరి నాటనున్నారు. పత్తి 85,379 ఎకరాల్లో, మొక్కజొన్న 33,894, కందులు 18,229, జొన్నలు 11,312, ఇతర పంటలు 2,264 ఎకరాల్లో సాగవుతాయని నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు.

43,500 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం

పంటల కోసం 43,500 మెట్రిక్ టన్నుల ఎరువులు కావాలని అధికారులు అంచనా వేశారు. అందులో 21,500 మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీ 9600, కాంప్లెక్స్ 12,400 మెట్రిక్ టన్నులు అవసరమని ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ముందస్తుగానే స్టాక్ తెచ్చి ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

47,260 క్వింటాళ్ల విత్తనాలు

జిల్లాకు 47,260.43 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని అధికారులు అంచనా వేశారు. వాటిలో అధికంగా వరి 42,611.25 క్వింటాళ్లు అవసరమని గుర్తించారు. మొక్కజొన్న 2711.52 క్వింటాళ్లు, పత్తి 853.79, కందులు 546.87, జొన్నలు 452.48, పెసళ్లు 13.92, ఆముదాలు 18.42 క్వింటాళ్లు అవసరమని అంచనా వేశారు. వేరుశనగ 27 క్వింటాళ్లు, ఉలవలు 3.6 క్వింటాళ్లు, రాగులు 21.58 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపించామని చెబుతున్నారు. ఈ ఏడాది విత్తనాలను సబ్సిడీతో ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు ఎదురు చూస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా విత్తనాలను పంపిణీ చేయనున్నారు.



ముందస్తుగా నాటొద్దు

వానాకాలం కోసం యాక్షన్ ప్లాన్‌ను ఖరారు చేశాం. ఏటా లాగే ఈ సారీ వరి ఎక్కువగా సాగవుతుందని అంచనాకు వచ్చాం. విత్తనాలు, ఎరువుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. జిల్లాలో కొంత మంది రైతులు వర్షాలు రాకముందే పత్తి విత్తనాలు నాటుతున్నారు. అలా నాటొద్దు. అధిక ఉష్ణోగ్రతకు విత్తనాలు భూమిలోనే కరిగిపోతాయి. దానివల్ల దిగుబడి సరిగా రాదు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చి దళారులు లూజుగా అమ్మే పత్తి విత్తనాలు కొనొద్దు. అలాంటి వారి గురించి సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- బి.వెంకటేష్,
జిల్లా వ్యవసాయ అధికారి

లక్ష ఓట్ల మెజార్టీ సాధించాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, క్యాడర్‌కు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సూచన

నాగర్‌కర్నూల్, మే 1 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం లక్ష ఓట్ల మెజార్టీ సాధించేలా పార్టీ శ్రేణులందరూ కృషి చేయాలని ఆ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో ఆమె ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ శ్రేణులు అలుపెరుగని పోరాటం చేసినందుకే అధికారంలోకి వచ్చామని ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీని చూడాలంటే దక్షిణాదిలో గెలిచి తీరాల్సిందేనని ఆమె పిలుపునిచ్చారు. కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాల గురించి బూత్ లెవల్లో ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్కో పార్టీ బలాలు, బలహీనతల గురించి తెలుసుకున్న దీపదాస్‌మున్షీ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చిన ప్రాంతాలు ప్రస్తుతం బలహీనంగా ఉన్న నియోజకవర్గాల గురించి సూక్ష్మస్థాయిలో పరిశీలన చేసి ఎక్కడ ఎవరు లీడ్ తీసుకోవాలి, సామాజిక వర్గాల వారిగా బూత్ లెవల్లో ఎలా ఉపయోగించాలనే అంశంలో ఎమ్మెల్యేలతో పూర్తిస్థాయిలో చర్చలు జరిపారు. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి, డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే మెగారెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వర్‌రావు, గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత, కాంగ్రెస్ నాయకులు మోపతయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

'పనిభారం పెంచే యోచనలో బీజేపీ ప్రభుత్వం'

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు

తిమ్మాజిపేట, మే 1 : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్మికులపై పని భారం పెంచే యోచన చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు పిలుపు నిచ్చారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ఉమ్మడి పాలమూరు జిల్లాకు మద్యం సరఫరా చేసే మద్యం డిపోలో కార్మికులు నిర్వహించిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన జెండాను బుధవారం ఆవిష్కరించారు.

బీఆర్ఎస్ అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌కు ఓటు వేసి అధిక మెజార్టీతో మల్లు రవిని గెలిపించాలన్నారు. కార్మికులు జీవన్‌రాజు, మధు, నాగయ్య, నిరంజన్, కృష్ణ, ఆంజనేయులు, గురువు సత్తి, పాల్గొన్నారు.



ఎన్‌హెచ్‌పీఎస్ నాయకులతో మల్లు రవి

నడిగడ్డ అభివృద్ధికి కృషి

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి
- ఎన్‌హెచ్‌పీఎస్ నాయకులతో సమావేశం

గద్వాల టౌన్, మే 1 : నడిగడ్డ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా, నిబద్ధతతో కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ మల్లురవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పోరాట సమితి (ఎన్‌హెచ్‌పీఎస్) కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్, కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు రంగస్వామిలతో కలిసి మాట్లాడారు.

ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం నడిగడ్డ హక్కుల పోరాట సమితి చేస్తున్న కృషిని అభినందించారు. వారి పోరాటాలకు తోడ్పాటు నంది స్తానన్నారు. ప్రజాస్వామిక విలువల పునరుద్ధరణ, రాజ్యాంగ పరిరక్షణకు ఇండియా కూటమి సాగిస్తున్న పోరాటం లో భాగస్వాములు కావాలన్నారు. ఎన్నికల్లో తమకు మద్దతునిచ్చి, అండగా నిలవాలని కోరారు.



స్వేరోస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

మీ స్వేరోస్‌ను పార్లమెంట్‌కు పంపించండి

-బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కల్వకుర్తి, మే 1 : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గుణగణాలను స్వేరోలు ప్రజలకు వివరించి ప్రజల కోసం పని చేసే అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కోరారు. బీఆర్ఎస్ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వేరోను పార్లమెంట్‌కు పంపించాలని ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపర్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన స్వేరోస్ ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పలువురు స్వేరోస్ సభ్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తాను ఎంపీగా గెలిస్తే నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని ఆయన పేర్కొన్నారు. నాయకులు గోవర్ధన్, కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, విజయ్‌గౌడ్, పలువురు స్వేరోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దక్కని వంద రోజులు

- ఉపాధి హామీ పథకంలో పూర్తి పని దినాలు కొందరికే..
- జోగుళాంబ గద్వాల జిల్లాలో గత ఏడాది 2,345 కుటుంబాలకే..



కొండపల్లిలో పూడిక తీస్తున్న ఉపాధి హామీ కూలీలు

గద్వాల, మే 1: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వంద రోజుల పని కల్పించాలన్న లక్ష్యం నెరవేరడం లేదు. అధికారులు అది మరిచి, లేబర్ బడ్జెట్‌లో నిర్దేశించిన మొత్తం పని దినాలపై దృష్టి పెడుతున్నారు. దీంతో వంద రోజుల పని కల్పించాలన్నది అటకెక్కింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో 1,55,749 కుటుంబాలకు జాబ్ కార్డులు ఉన్నాయి. అందులో దాదాపు 3,34,674 మంది కూలీలు ఉన్నారు. కానీ పనులకు వచ్చే కుటుంబాలు, కూలీలను పరిశీలిస్తే 2020-21లో 68,791 కుటుంబాల నుంచి 1,26,349 మంది కూలీలు పనికి వచ్చారు. ఆ ఏడాది 6,324 కుటుంబాలకు 100 రోజుల పని కల్పించారు. అప్పుడు కరోనా కారణంగా ఉపాధి కరువై, ఎక్కువ మంది ఉపాధి పనులకు వచ్చారు. ఆ తర్వాత ఏడాది 2021-22ని పరిశీలిస్తే 68,861 కుటుంబాల నుంచి 1,2,947 మంది కూలీలు పనికి వచ్చారు. ఆ ఏడాది 7,841 కుటుంబాలు 100 రోజులు ఉపాధిని పొందాయి. కానీ 2022-23కు వచ్చేసరికి 66,535 కుటుంబాల నుంచి 1,16,587 కూలీలు పనికి రాగా.. 611 కుటుంబాలు మాత్రమే 100 రోజుల పనిని పూర్తి చేశాయి. 2023-24లో పనికి వచ్చే కుటుంబాల సంఖ్య 58,140లకు తగ్గగా, కూలీల సంఖ్య 97,821 మందికి పడిపోయింది. 100 రోజుల ఉపాధిని 2,345 కుటుంబాలు పొందాయి.

ప్రతీ మండలానికి టార్గెట్‌లు

వంద రోజుల ఉపాధిని ఎక్కువ కుటుంబాలకు కల్పించేందుకు డీఆర్‌డీవో నర్సింగ్‌రావు ప్రతీ మండలానికి టార్గెట్ విధించారు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు జాబ్ కార్డులో ఉన్న వారిలో ఎక్కువ మంది పనికి వచ్చేలా కూలీలతో మాట్లాడుతున్నారు. అయితే వ్యవసాయ పనులు లేనప్పుడు వేసవిలో మాత్రమే ఉపాధి పనులకు వస్తున్నారు. దాంతో 100 రోజులు పని పూర్తి కావడం లేదు. గతంలో లేబర్ బడ్జెట్‌లోని పని దినాలు టార్గెట్‌గా పని చేసేవారు. ఇప్పుడు 100 రోజులు ఉపాధి పొందే కుటుంబాలను పెంచేలా పని చేస్తున్నారు

లక్ష్యం నెరవేరాలని

ఉపాధి హామీ పథకం లక్ష్యం 100 రోజులు పని కల్పించడం. అందుకే ఈ ఏడాది ఎక్కువ కుటుంబాలు వంద రోజులు పని పూర్తి చేసుకునేలా పని చేస్తున్నాం. సిబ్బంది కూడా ఆ దిశగా పనిచేస్తున్నారు. జిల్లాలో ఎక్కువ మంది ఉపాధి పనికి వస్తున్నారు.

- నర్సింగ్‌రావు,
డీఆర్‌డీవో పీడీ, గద్వాల

గడ్డివామి దగ్ధం



దగ్ధమవుతున్న పశువుల పాక, గడ్డివామి

గండీడ్ , మే 1: ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం అయిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని బల్సుర్‌గొండ గ్రామంలో బుధవారం చోట చేసుకుంది. గ్రామస్థులు , బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బసిరెడ్డిపల్లి అంజిలయ్య, మల్లప్ప అన్నదమ్ముళ్లు. రూ. 70వేలు విలువ చేసే రెండు గడ్డివాములు, శెనిగపొట్టు నిల్వ చేసుకున్నారు. అయితే ప్రమాదవశాత్తు పశువుల పాకకు నిప్పు అంటుకోవ డంతో పక్కనే ఉన్న గడ్డి, పొట్టు దగ్ధమైంది. పశువులకు గ్రాసం ఎక్కడి నుంచి తేవాలోనని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు పరిశీలించి తగు న్యాయం చేయాలని ఆర్థిక సాయం అందేలా కృషి చేయాలని బాధితులు కోరారు.

అప్రమత్తతతో దొంగతనాలను అరికట్టొచ్చు: సీఐ

కల్వకుర్తి, మే 1 : అప్రమత్తంగా ఉంటేనే దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చని కల్వకుర్తి సీఐ బి.నాగార్జున అన్నారు. ఎక్కడైనా అపరిచిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారమందించాలని ఆయన సూచించారు. కల్వకుర్తిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న పలువురు ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్‌లో సాంకేతికత పరిజ్ఞానంతో గుర్తించిన ఫోన్లను బాధితులకు సీఐ బి.నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డిలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. సాంకేతి కతతో ఫోన్లను గుర్తించడంలో కృషి చేసిన పోలీస్‌సిబ్బంది దావూద్, చిరంజీవి, నజీర్‌లను సీఐ అభినందించారు.

వ్యక్తిపై దాడి- కేసు నమోదు

బల్మూరు, మే 1 : అప్పు తీసుకున్న వ్యక్తిని డబ్బులు అడగడంతో ఘర్షణ చోటు చేసుకున్నది. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండల పరిధిలోని మంగలికుంట గ్రామానికి చెందిన మంగలి చంద్రయ్య అదే గ్రామానికి చెందిన భాస్కర్‌కి నాలుగు సంవత్సరాల క్రితం రూ. 70వేలు అప్పుగా ఇచ్చాడు. ఆ డబ్బు విషయంలో గతంలో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ చేయగా అసలు రూ. 70వేలు చెల్లించి దానికి సంబంధించిన వడ్డీని మాత్రం ఇవ్వలేదు. మంగళవారం డబ్బుల విషయంపై ఇద్దరూ పరస్పరం దుర్భాషలాడుకొని భాస్కర్, చంద్రయ్యను రాళ్లతో కొట్టాడు. దాంతో తలకు తీవ్ర గాయం కావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చేపల వేటకు వెళ్లి శవమైన వ్యక్తి

తిమ్మాజిపేట, మే 1 : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల పరిధిలోని గుమ్మకొండ తండాకు చెందిన కేతావత్ రాములు(42) అనే వ్యక్తి గ్రామ సమీపంలోని చెరువులో చేపల వేటకు వెళ్లి శవమయ్యాడు. ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మేస్త్రీ పనులు చేసుకుని జీవనం సాగించే రాములు పనులు లేని సమయంలో చేపల వేటకు వెళ్లడం అలవాటు. బుధవారం పొద్దున్నే చెరువు గుంతలో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారడంతో నీటిలో బోర్లపడ్డాడు. అటు నుంచి వస్తున్న ఉపాధి కూలీలు గమనించి కుటుంబసభ్యులకు ఫోన్ ద్వారా సమాచారమివ్వగా వారు వెళ్లి చూడగా అప్పటికే మరణించాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తమై జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి అన్న తార్యానాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాజీపూర్‌లో మహిళ ఆత్మహత్య

తిమ్మాజిపేట, మే 1 : తిమ్మాజిపేట మండల పరిధిలోని బాజీపూర్‌లో అల్వాల చంద్రకళ(35) అనే మహిళ మనస్తాపానికి గురై చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... చిన్న వయస్సులో తన కుమారుడు రాఘవేంద్రకు వచ్చిన షుగరు వ్యాధి ఎంతకీ తగ్గడం లేదని, భర్త కృష్ణయ్య చేసే చిన్నపాటి పనులకు వచ్చే డబ్బులతో కుటుంబ పోషణ భారంగా మారడంతో కొన్నాళ్లుగా మనస్తాపం చెందింది. మంగళవారం రాత్రి అందరూ నిద్రించిన సమయంలో ఇంటి ఆవరణలోని జామ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి చిన్నపాగ ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తమై జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి బుధవారం తరలించామన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

అలంపూర్ చౌరస్తా, మే 1: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాసనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలునగరంలోని కప్పలనగర్ కాలనీకి చెందిన అబ్దుల్ ఖాదర్ (20) అనే యువకుడు గౌండ పని చేసేవాడు. మద్యం తాగేందుకు పుల్లూరు శివారుకు వచ్చి వెళ్లేవాడు. మంగళవారం సాయంత్ర పని ఉందంటూ బయటకు వచ్చి ఇంటికి పోలేదు. దీంతో కుటుంబీకులు స్నేహితుల వద్ద, బంధువుల వద్ద ఆరా తీసిన ప్రయోజనం లేకపోవడంతో బుధవారం స్నేహితులు, బంధువులు వచ్చి పుల్లూరు శివారులో గాలించారు. రాళ్లక్వారీలో బైక్ కనపడటంతో సమీపంలో పరిశీలించగా పక్కనే గోతిలో శవమై కనిపించాడు. దీంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు శవాన్ని అలంపూర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపారు. తల్లి ఫాతీమాబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న మహిళలు

మహబూబ్‌నగర్, మే 1: మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ పరిధిలోని 16వ వార్డు బోయపల్లిలో తాగునీటి ఎద్దడి నెలకొంది. 6-7రోజులుగా నీళ్లు రావడం లేదని బుధవారం మహిళలు ఖాళీ బిందెలతో నవాబ్‌పేట-మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వారం రోజులుగా నీటి సమస్య గురించి అడుగుతున్నా ఎవరూ స్పందించడం లేదన్నారు. గ్రామంలో పండగలున్నాయని, వచ్చిన చుట్టాలు నీళ్లు లేక స్నానాలు చేసే పరిస్థితి కూడా లేదన్నారు. కనీసం ట్యాంకర్లను ఏర్పాటు చేయడం లేదన్నారు. బోర్లు వేయించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న మహిళలకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఊర్కొండ, మే 1: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 3న మాదారం శివారులోని మామిడి తోటలో మామిడికాయలు కోసే సమయంలో మాదే కృష్ణయ్య (52) ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. దాంతో కుంటుబీకులు హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మృతుడి భార్య మాదే వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని పేర్కొన్నారు.

లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

» భవనాల నిర్మాణం పూర్తయినా నిరుపయోగం » కొన్ని చోట్ల ప్రారంభం కాని నిర్మాణాలు » పల్లె దవాఖానాల్లో సక్రమంగా అందని వైద్యం



విఠలాపురంలో నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్న పల్లె దవాఖాన భవనం

అయిజ, మే 1 : లక్షలు వెచ్చించినా లక్ష్యం నెరవేరడం లేదు. గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో వైద్య, ఆరోగ్య శాఖ గతంలో ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేసింది. నర్సులను నియమించి వైద్య సేవలు అందిస్తూ వచ్చింది. ప్రజలకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో 2021లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం వాటిని పల్లె దవాఖాన (వెల్‌నెస్ సెంటర్లు)లుగా మార్చింది. వాటిలో వైద్య సిబ్బందిని నియమించింది. కానీ అవసరాలకు అనుగుణంగా పల్లె దవాఖానలకు భవనాలను ఏర్పాటు చేయలేకపోయింది. నూతన భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించినా ఫలితం లేకుండా పోయింది. కొన్ని ప్రాంతాల్లో భవన నిర్మాణాలు పూర్తయినా, ప్రారంభానికి నోచుకోలేదు. మరి కొన్ని చోట్ల భవన నిర్మాణమే ప్రారంభం కాలేదు. దీంతో పల్లె దవాఖానల్లో వైద్య సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందడం లేదు.

జిల్లాలో 64 పల్లె దవాఖానాలు

జిల్లాలోని అలంపూర్, గద్వాల నియోజకవర్గాల్లో 13 మండలాలు, నాలుగు మునిసిపాలిటీలు ఉన్నాయి. గతంలో మండల కేంద్రాల్లో మాత్రమే అంతంత మాత్రంగా వైద్య సేవలు అందే పరిస్థితి ఉండేది. దీన్ని దృష్టిలో ఉంచుకొని మూడు వేల జనాభాకు ఒక ఉప కేంద్రం చొప్పున మొత్తం 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. వాటి పరిధిలో 91 ఉపకేంద్రాలు కొనసాగుతున్నాయి. 2021లో అప్పటి ప్రభుత్వం వాటిలో 64 ఉపకేంద్రాలను పల్లె దవఖానాలుగా మార్చింది. వాటికి నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. మొదటి విడతగా 57 భవనాల నిర్మాణాల కోసం రూ.9.12 కోట్లు అవసరమని భావించింది. ఒక్కో భవన నిర్మాణానికి రూ. 16 లక్షలు మంజూరు చేసింది.

వీలైనంత త్వరగా ప్రారంభిస్తాం



పల్లె దవఖానాలను ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటాం. కొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరి కొన్ని చోట్ల కొనసాగుతున్నాయి. నిర్మాణాలు ప్రారంభం కాని ప్రాంతాలలో పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తయిన భవనాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటాం.

- శశికళ, జిల్లా వైద్యాధికారి

30 భవనాల నిర్మాణం పూర్తి

పల్లె దవాఖానాల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 57 భవనాలు నిర్మించి, ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులు భావించారు. వాటిలో అలంపూర్, మాన్‌దొడ్డి, విఠలాపురం, యాపదిన్నె, జల్లాపురం తదితర 30 ప్రాంతాల్లో భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. అయిజ మండల పరిధిలోని టీటీదొడ్డి, మల్దకల్ మండలంలోని తాటికుంట, ధరూరు మండలంలోని ద్యాగదొడ్డి, రాజోలి మండలంలోని పెద్దధన్వాడ, పెద్దతాండ్రపాడులో భవన నిర్మాణ పనులే ప్రారంభం కాలేదు. 21 ప్రాంతాల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ప్రారంభం కానివి, అసంపూర్తిగా ఉన్న భవనాలను పక్కన పెడితే, నిర్మాణం పూర్తయిన భవనాలను వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది.

సబ్బండ వర్గాల సంక్షేమమే బీజేపీ ధ్యేయం

- నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతు ఇవ్వాలి
- కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్

కందనూలు, మే 1: రైతులు, మహిళలు, కార్మికులు సబ్బండ వర్గాల పేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వద్ద బీజేపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో స్థానిక ఎంపీ పోతుగంటి రాములుతో కలిసి కేంద్ర సహాయ మంత్రి మురుగన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం కృషి చేస్తున్న మోదీని మూడోసారి ప్రధానిగా చేసేందుకు ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మహిళా సాధికారత, ఉజ్వల పథకంతో ఇంటింటికి గ్యాస్ కనెక్షన్, రైతుల కోసం సీఎం సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలను మోదీ చేపట్టారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం సహకరించకుండా కేంద్ర పథకాలను ప్రజలకు అందకుండా చేశారని ఆరోపించారు. ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయంతో మోదీ దేశాన్ని సమైక్య పరుచారన్నారు. ఈ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బీజేపీ 400 సీట్లను గెలువబోతోందని, అందులో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను గెలిపించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీ పోతుగంటి రాములు మాట్లాడుతూ తన హయాంలో కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు జాతీయ రహదారితో పాటు సోమశిల వద్ద ఆధునాతన కేబుల్ బ్రిడ్జి సాధించానన్నారు. అదేవిధంగా పార్లమెంట్ పరిధిలో మూడు కేంద్రీయ విద్యాలయాలు, గద్వాల మాచెర్ల రైల్వేలైన్ నిర్మాణానికి అనుమతులు తీసుకువచ్చానన్నారు. ఈ ఎన్నికల్లో తన కుమారుడు, బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఆయన అన్నారు. సమావేశంలో బీజేపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ముఖ్య ఎన్నికల ఏజెంట్ జక్కా రఘునందన్‌రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దిలీప్‌చారి, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ, రాష్ట్ర నాయకుడు గూట విజయ్, బీజేపీ నాయకులు బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్, ఎలిమె రాము తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై వీధి కుక్కల దాడి

కొత్తకోట, మే 1 : వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని పాలెం గ్రామంలో ఓ బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకున్నది. పాలెం గ్రామానికి చెందిన ఆంజనేయులు కుమారుడు సాయి ఇంటి బయట ఆడుకుంటుండగా అటుగా వచ్చిన కుక్కలు దాడి చేశాయి. గమనించిన సాయి అక్క అరవడంతో దగ్గరలో ఉన్న స్థానికులు వచ్చి బాలుడిని రక్షించారు. గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు బాలుడి తల్లిదండ్రులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఉప్పునుంతల, మే 1: దుందుబీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండల పరిధిలోని కొండనాగుల గ్రామానికి చెందిన పదర వెంకటేష్‌కు చెందిన ట్రాక్టర్ అక్రమంగా ఇసుకను ఉప్పరిపల్లి నుంచి మామిళ్లపల్లి వైపు తరలిస్తున్నాడు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బానుప్రకాష్ రెడ్డి ఉప్పరిపల్లి చెరువు సమీపంలో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నాడు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించారు. ఎస్సై లెనిన్ కేసు నమోదు చేశారు.

● **తెలకపల్లి:** మండల కేంద్రమైన తెలకపల్లి శివారులోని హెచ్‌పీ పెట్రోల్ పంపు వద్ద బుధవారం దుందుభి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ ఇసుక ట్రాక్టర్ నడిగడ్డకు చెందిన వడ్డెమాన్ జంగయ్యకు చెందిందిగా పోలీసులు గుర్తించారు.

బాలిక అదృశ్యం

బల్మూరు, మే 1 : మండల పరిధిలోని ఓ గ్రామంలో బాలిక అదృశ్యం అయింది. గత నెల 29న ఉదయం బట్టలను ఐరన్ చేయించుకోస్తానని వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాలేదు. దాంతో తల్లి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ బాలరాజు తెలిపారు.

మద్యం విక్రేతపై కేసు నమోదు

బల్మూరు, మే 1 : మద్యం విక్రేతపై కేసు నమోదు చేసినట్లు బుధవారం ఎస్‌ఐ బాలరాజు తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండల పరిధిలోని బాణాల గ్రామానికి చెందిన భాస్కర్ అనే వ్యక్తి అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్నాడని సమాచారం వచ్చింది. అతడి కిరాణంలో సోదాలు నిర్వహించగా 12బీరు బాటిళ్లు లభించాయి. వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి మద్యాన్ని అమ్మితే కేసులు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

కరెంటు బిల్లు కట్టొద్దు: మంత్రి జూపల్లి

పెంట్లవెల్లి, మే 1 : 200 యూనిట్ల వరకు ఏప్రిల్ నుంచి కరెంటు బిల్లు కట్టాల్సినవసరం లేదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవ స్వామినగర్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలకు గాను ఐదు ప్రస్తుతం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు 4లక్షల 50వేల దాకా త్వర లోనే ఎన్నికలు పూర్తైన వెంటనే మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 3500ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అర్హులైన పేదలకు అందజేస్తామన్నారు. ఒక్కో ఇంటికి 5లక్షలు మంజూరు చేస్తామని వారన్నారు. ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవికి కొల్లాపూర్ నియోజకవర్గంలో 60వేల మెజార్టీ రావాలన్నారన్నారు. అదేవిధంగా ఆగస్టు 15 తర్వాత రూ. 2లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహా యాదవ్, నాయకులు నరసింహా నాయుడు, ఆకునమోని రాముయాదవ్, కబీర్, గోపాల్, తిరుపాటి నాగ రాజు, గోపినాయక్, రామన్‌గౌడ్, ఖాజామైనోద్దీన్, బాలరాజుపాల్గొన్నారు.



మాధవస్వామి నగర్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

● కొల్లాపూర్: గడిచిన అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నేటికీ కట్టుబడి ఉందని త్వరలోనే రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం కొల్లాపూర్ మండల పరిధిలోని సోమశిల గ్రామంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్థులను అభ్యర్థించారు. సోమశిల గ్రామ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

- బీసీ గురుకులాల్లో 99 శాతం ఫలితాలు
- ఎస్సీ 98.85 శాతం, మైనార్టీ 95.86, ఎస్టీ 94.7 శాతం ఉత్తీర్ణత

మహబూబ్‌నగర్ విద్యావిభాగం మే 1 :ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులలా విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. మంగళవారం విడుదల అయిన ఫలితాల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 32 ఎస్సీ గురుకులల్లో 249మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 240 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. 98.95 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 10 మంది విద్యార్థులు 10 బై 10 జీపీఏ సాధించి ప్రతిభ చూపారు. 19 గురుకులాల్లో వందశాతం ఫలితాలు సాధించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 25 బీసీ (మహాత్మా జ్యోతిబా ఫూలే) గురుకులాల్లో మొత్తం 1785 మంది విద్యార్థులకు గాను 1776 మంది విద్యార్థులు పాసై 99శాతం ఉత్తీర్ణత సాధించారు. 42మంది విద్యార్థులు 10బై10 జీపీఏ సాధించారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లోని 12గురుకులాల్లో వందశాతం ఫలితాలు సాధించారు. నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో 99శాతం ఫలితాలు సాధించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తొమ్మిది ఎస్టీ గురుకులాలు ఉండగా పది పరీక్షలకు 720 మంది విద్యార్థులు హాజరుకాగా, 682మంది విద్యార్థులు పాసై 94.7శాతం ఉత్తీర్ణత సాధించారు. నలుగురు 10 బై 10 జీపీఏ సాధించారు. 20 మైనార్టీ గురుకులాల్లో 1,110 విద్యార్థులు పరీక్షలు రాయగా 1,064 మంది విద్యార్థులు పాసై 95.86 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎనిమిది మంది విద్యార్థులు 10 బై 10 జీపీఏ సాధించారు.

నగదు, చీరలు పట్టివేత

రాజాపూర్/నారాయణపేటరూరల్, మే 1: లోక్‌సభ ఎన్నికల కోడ్‌లో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేస్తూ అధిక మొత్తం నగదుతో వెళ్తున్న వాహనదారుల నుంచి స్వాధీనం చేసుకున్నారు.

● మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలపరిధిలోని రంగారెడ్డిగూడ శివారులోని జాతీయ రహదారి 44పై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు దగ్గర ఎస్సై రవి ఆధ్వర్యంలో బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. హైదరాబాద్ నుంచి అనంతపూర్‌కు వెళ్తున్న బోలెరో వాహనం ఉన్న వీరస్వామి, నాగరాజ్‌ల దగ్గర తనిఖీ చేయగా రూ. 1.25 లక్షల నగదు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

● నారాయణపేట మండలంలోని జలాల్‌పూర్ చెక్‌పోస్టు దగ్గర వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక ఇర్కల్ గ్రామ వ్యాపారి శంకరప్ప నుంచి 390 చీరలు, రూ. 64,200ల నగదును పోలీసులు, ఎస్ఎస్‌టీ బృందం కన్యాకుమారి ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పేట ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే కోటకొండకు చెందిన దస్తప్ప దగ్గర 46.800లీటర్ల లిక్కర్ రూ.11,700 విలువగలది, పేట సరాఫ్‌బజార్‌కు చెందిన గౌరప్ప వద్ద 15.6లీటర్ల లిక్కర్ రూ.3,900ల విలువైనది స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



రాజాపూర్‌లో నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

మద్యం అక్రమ నిల్వలపై అధికారులు దృష్టి సారించాలి

- నాగర్‌కర్నూల్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరబ్



మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరబ్

నాగర్‌కర్నూల్, మే 1 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల ప్రచారం వేళ గ్రామాలు, పట్టణాల్లో మద్యం అక్రమ నిల్వలపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలని నాగర్‌కర్నూల్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరబ్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఉదయ్ కుమార్‌తో కలిసి ఎక్సైజ్ అధికారులతో నాగర్‌కర్నూల్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బార్లు, మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించాలని, రోజువారి బార్లు, మద్యం అమ్మకాలకు సంబంధించిన సంబంధిత రికార్డులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు సమయ పాలన పాటించాలని 10గంటల తర్వాత అమ్మకాలపై అధికారులు నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల వద్ద పటిష్ఠ నిఘా పెట్టాలని సూచించారు. మద్యం అమ్మకాలు, షాపులకు వెళ్లే సరుకు రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. నిరంతరం అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

తెలకపల్లి, మే 1 : జూన్ మొదటి వారంలో నిర్వహించే గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను బుధవారం నాగర్‌కర్నూల్ డిప్యూటీ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు పరిశీలించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోవర్ధన్‌రెడ్డి డిగ్రీ కళాశాల, మహాత్మాజ్యోతిబాపూలే, తాడూరు పాఠశాల మొత్తం నాలుగు సెంటర్లను పరిశీలించి పరీక్ష ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆయా సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



కూలీలతో మాట్లాడుతున్న కట్టా సుధాకర్‌రెడ్డి

ఉప్పునుంతల, మే 1: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమైతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పెద్దాపూర్, ఉప్పరిపల్లి, మామిళ్లపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు పని చేసే ప్రదేశాలకు బీజేపీ శ్రేణులు వెళ్లి బీజేపి చేస్తున్న అభివృద్ధి, ఎన్నికల హామీ వివరించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలని వారు అభ్యర్థించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు మేముల నరేంద్రర్‌రావు, జిల్లా నాయకులు సైదులుయాదవ్, శ్రీనునాయక్, మండల నాయకులు రమేష్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

సమయపాలన పాటించని వారిపై చర్యలు



ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, మే 1: ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోగులను పలుకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలను వైద్యులను సిబ్బందిని పూర్తిస్థాయిలో నియామకం చేపట్టి కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా నల్లమల ప్రాంత ప్రజలకు సేవలందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికీ పలుమార్లు తాను స్వయంగా ఆసుపత్రిలో పలు ఆపరేషన్స్ చేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రజలకు చేరువయ్యే విధంగా మా ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. నాయకులు తదితరులున్నారు.

శస్త్ర చికిత్స చేసి కణతి తొలగించిన ఎమ్మెల్యే

అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసి 3కిలోల కణతిని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభుతో కలిసి తొలగించారు. బల్మూరు మండలం పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన మహిళ రేణుక గత కొన్నాళ్లుగా కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రులలో చూయించుకుంది. డాక్టర్లు కడుపులో కణితి ఉందని దానిని తొలగించాలని తెలియజేశారు. అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించగా విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్వయంగా మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 3 కిలోల కణితిని తొలగించారు.

విద్యావంతున్ని గెలిపించుకుద్దాం

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేటటౌన్, మే 1: విద్యావంతున్ని గెలుపించుకుద్దాం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గురుకులాల కార్యదర్శిగా ఉన్న సమయంలో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదన్నారు. ఎంపీగా గెలిపిస్తే నాగర్‌కర్నూల్ జిల్లాకు ఎనలేని సేవలు అందిస్తారన్నారు. మునిసిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, కౌన్సిలర్లు రమేష్ రావు, అంతటి శివ,నాయకులు శంకర్, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసం షీ టీం కృషి

బిజినేపల్లి, మే 1 : మహిళలు, బాలికల రక్షణకై షీటీంలు, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్స్ అహర్నిషలు కృషి చేస్తున్నట్లు నాగర్‌కర్నూల్ ఏఎస్పీ సీహెచ్ రామేశ్వర్ అన్నారు. మండలంలోని పాలెంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మహిళల రక్షణలో షీటీమ్స్ పాత్ర, సైబర్ నేరాలపై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. జిల్లాలోని మహిళల సంరక్షణకు జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అన్యాయానికి గురైతే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తూ నిందితులపై చర్యలు తీసుకుంటామని అన్నారు ఏప్రిల్‌లో షీటీమ్స్‌కు 13 ఫిర్యాదులు రాగా మూడు కేసులు చేయగా, నాలుగు పీటీ కేసులు, ఆరుగురికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎస్సై నాగశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

షీటీంతో మహిళలకు రక్షణ

నాగర్‌కర్నూల్ క్రైం: నాగర్‌కర్నూల్ జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు బాగా పని చేస్తున్నాయని జిల్లా ఏఎస్పీ రామేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు.

'పేదల భవిష్యత్తుకు బీఆర్ఎస్ భరోసా'

వెల్దండ, మే 1 : నిరుపేదల భవిష్యత్తు కేవలం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌తోనే సాధ్యమని నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం వెల్దండలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి ప్రవీణ్‌కుమార్ రోడ్‌షో నిర్వహించారు. కల్వకుర్తి మునిసిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, నాయకులు ఉప్పల వెంకటేష్, విజితారెడ్డి, పుట్టరాంరెడ్డి, విజయ్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, బాస్కర్‌రావు, నిరంజన్, గండికోట రాజు, మదుసూదన్‌రెడ్డి, కొండల్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

లేబర్ కోడ్‌లతో కార్మికుల భవిష్యత్ అంధకారం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ
- జిల్లా కేంద్రంలో ఘనంగా మేడే ఉత్సవాలు

నాగర్‌కర్నూల్ టౌన్, మే 1: పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను తొలగించి వాటి స్థానంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులను అంధకారంలోకి నెట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 138వ మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత కలెక్టరేట్ సమీపంలో సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ కార్మిక సంఘం జెండాను బాల్‌నర్సింహ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతో కార్మిక హక్కులు నీరుగారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి వారి సంక్షేమ కోసం మెరుగైన పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, నాయకులు చిన్నపాగ శ్రీనివాసులు, బిజ్జ శ్రీనివాసులు, బాలపీరు, బండి లక్ష్మీపతి, ఎం.డీ.రజాక్, ఎండీ సత్తార్, మాసూమ్, భీమయ్య, లక్ష్మయ్య ఎం.డీ.బాబా, రవి, వెంకటయ్య, బాలస్వామి, సంతు, నిరంజన్, దాసరి కురుమయ్య, అజ్మీరా, గౌరమ్మ, నాగమణి, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

● తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన అఖిల భారత కిసాన్ సంఘ్(ఏఐకేఎస్) జెండాను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు ఎగురవేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.గీత, నాయకులు రామయ్య, వెంకటేష్, నరేందర్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో మే డే ఉత్సవాల్లో పాల్గొన్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

కార్మిక సంఘం జిల్లా నాయకులు కే కాశన్న, కేవీపీఎస్ గ్రామ కన్వీనర్ వెంకటస్వామి, సీఐటీయూ నాయకులు కత్తర్ బాష, ఎల్లయ్య, బాలయ్య, పరుశరాము లు, రాఘవేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

1104 యూనియన్ ఆధ్వర్యంలో

చారకొండ: ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 1104 యూనియన్ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు రాంచంద్రనాయక్ యూనియన్ నూతన జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీనివాసులు, నిరంజన్‌యాదవ్, విజయభాస్కర్, తిరుపతయ్య, అశోక్‌కుమార్, రఘునందన్, రాములయ్య, స్వామి, బాలస్వామి, జయశంకర్, బాలక్రిష్ణ, పాండు, నర్సిరెడ్డి, లక్ష్మణ్, దయాకర్, బి. కల్యాణ్, బాల్‌రాంనాయక్, పురుషోత్తం, మహేష్, రాజు, శ్రీను, శేఖర్, వెంకటయ్య, ఆయూబ్‌ఖాన్, కరమ్‌చంద్‌నాయక్, చందులాల్‌నాయక్, శ్రీశైలం, రామేశ్వర్, బాల్‌రాజు, రామ్మోహన్, గణేష్, కాటమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తాడూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా నాయకుడు అంతటి కాశన్న



చారకొండలో మేడే వేడుకల్లో పాల్గొన్న 1104 యూనియన్ నాయకులు

కేంద్రంతో పాటు పాలెం, మంగనూర్, వట్టెం, లట్టుపల్లి తదితర గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో, వెల్గొండలో సీపీఐ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి కృష్ణాజీ, మండడి అమరేందర్, మాజీ ఉపసర్పంచులు చికొండ్ర రాములు, బోనాసి రామకృష్ణ, శేఖర్, రామదాసు, కిరణ్, రాజు, సత్యం, చందు, దశరథం, అర్జున్, మల్లికార్జున్, కృష్ణయ్య, మహెబూబ్, ఆశ వర్కర్లు జయమ్మ, బొల్లం మల్లేష్, షైబూస్, శ్రీరామ్ రామచంద్రయ్య, స్వామి రెడ్డి, వెంకటయ్య, బుచ్చయ్య, మశన్న, శ్రీశైలం, కొండయ్య, బంగారమ్మ అలివేలమ్మ, రామేశ్వరమ్మ, అంజనమ్మ, బంగారమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

- మే డే ఉత్సవాల్లో మంత్రి జూపల్లి వెల్లడి

కొల్లాపూర్, మే 1 : రాష్ట్రంలో అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ఉత్సవాల్లో భాగంగా రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన మే డే ఉత్సవాలకు మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్మిక రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరికీ మంత్రి జూపల్లి మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మికులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తాను కొల్లాపూర్ నియోజకవర్గంలో రాజకీయ అరంగేట్రం చేసిన నాటి నుంచి కార్మికులందరూ తన వెంటే ఉన్నారని ఎప్పటికీ రుణపడి ఉంటానని ఏం ఇచ్చినా వారి రుణం తీర్చుకోలేనని జూపల్లి పేర్కొన్నారు. రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అందరినీ కలుపుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కార్మికులకు జూపల్లి భరోసానిచ్చారు.

● **కార్మికులతో సహపంక్తి భోజనం**

రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులతో కలిసి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జూపల్లి అరుణ్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొంటూ కార్మికులందరికీ జూపల్లి అరుణ్ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మునిసిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు, మార్కెట్ సివిల్ సప్లయ్ కార్మికులు, తుఫాన్, ఆటో డ్రైవర్లు, అంగన్‌వాడీ టీచర్లు, లారీ డ్రైవర్లు, గ్రానైట్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, కార్పెంటర్లు, వివిధ రంగాల సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులతోపాటు కొల్లాపూర్ మునిసిపల్ కౌన్సిలర్ షేక్.రహీంపాష, ఎండి.నయీమ్, సింగిల్ విండో డైరెక్టర్ పస్పుల నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.ఎక్బాల్, నాయకులు ఖాదర్‌పాష, బిజ్జ వేణు, గుమ్మకొండ రమేష్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

● ఉప్పునుంతల : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం ఉప్పునుంతలలోని సీఐటీయూ జెండాను సీఐటీయూ మండల నాయకుడు నాగరాజు ఆవిష్కరించారు. కార్మికులు జహంగీర్, రాంబాబు, జంగయ్య, బాలకృష్ణ, బలరాం, అంజనేయులు, అర్జున్, శివ, రామస్వామి, మల్లేష్, రామచంద్రయ్య ఉన్నారు.

● బల్మూరు: మండల కేంద్రంతోపాటు నర్సాయిపల్లి గ్రామంలో సీపీఎం జెండాను, సీఐటీయూ కార్మిక సంఘం జెండాను సీపీఎం మండల కార్యదర్శి మూడావత్ శంకర్‌నాయక్ మే డే సందర్భంగా ఆవిష్కరించారు. సీపీఎం మండల నాయకులు లాల్‌మహ్మద్, అంజనేయులు, బాబర్, మాసయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండయ్య, నిరంజన్, ఈశ్వర్, ముస్తాఫా, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

● తెలకపల్లి: ప్రపంచ గతిని మార్చిన మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే ప్రపంచ గతినే మార్చిందని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.చంద్రకళ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపాస్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మే డే ఉత్సవాల్లో భాగంగా తెలకపల్లి నెహ్రూ చౌరస్తా వద్ద ఘనంగా కార్మిక జెండాను డి.చంద్రకళ ఎగురవేశారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం సివిల్ సప్లయ్ హమాలీలు, గ్రామపంచాయతీ కార్మికులు , బజారు హమాలీలు, సెకండియర్ హోటల్, కార్మికులు, బుక్‌కీపర్లు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

● తాడూరు: మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు అంతటి కాశన్న మాట్లాడారు. వ్యవసాయ

● **జూపల్లిలో**

మండల పరిధిలోని జూపల్లిలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎలుక శ్రీను జెండా ఆవి ష్కరించారు. భవన నిర్మాణ కార్మి కులు దేవేందర్, మధు, జంగ య్య, రైతులు శేఖర్, వెంకటయ్య, కార్మికులు పరంజ్యోతి, రాందాసు, నిరంజన్ పాల్గొన్నారు.

● వంగూరు: మండలంలో బుధవారం మేడే ఉత్సవాలు ఘ నంగా జరిగాయి. వంగూరుతో పాటు సర్వారెడ్డిపల్లి, పోల్కంపల్లి, గ్రామాల్లో కార్మిక జెండాను కార్మిక నాయకులు బాలస్వామి, శివరాములు ఆవిష్కరించారు. సైదులు, రామస్వామి, స్కైలాబ్, శ్రీను, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

● కోడేరు: ప్రపంచ కార్మికులను ఏకం చేసిన రోజే మే డే అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాల సందర్భంగా సీఐటీయూ జెండాను కామ్రేడ్ పి.రవి ఆవిష్కరించారు. డీవైఎఫ్ఐ నాయకులు పి.రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు వై.రాజేష్, వార్డు మెంబరు డి.శివయ్య, సీపీఎం పార్టీ నాయకులు ఎస్.నరసింహ, జే.నరసింహ, కే.లక్ష్మయ్య, గ్రామపంచాయతీ కార్మికులు, తాపీ కార్మికులు, ఆటో డ్రైవర్లు, ఐకేపీ బుక్ కీపర్లు తదితరులు పాల్గొన్నారు.

● అచ్చంపేటటౌన్: మండల పరిధిలోని సింగారం, నడింపల్లి గ్రామాలతో పాటు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కార్మికులు, సీఐటీయూ నాయకులు జెండా ఆవిష్కరించి కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దేశ్యానాయక్, వెంకటయ్య, పర్వతాలు పాల్గొని మాట్లాడారు. వివిధ సంఘాల యునియన్ నాయకులు శ్రీనివాసులు, రాములు, మల్లయ్య, కృష్ణమ్మ, శ్రీశైలం, తిరుపతయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

● బిజినేపల్లి: మే డేను బుధవారం మండల

● ఊర్కొండ: మండల కేంద్రంలో కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను బుధవారం కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటీయూ మండల కన్వీనర్ కంఠం రాములు మాట్లాడారు. తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు పోలె నరేష్ నాయకులు శ్రీశైలం, ఆంజనేయులు, కార్మికులు పాల్గొన్నారు.

● కొల్లాపూర్: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలనోని ప్రధాన రహదారుల గుండా కార్మికులతో కలిసి సీపీఎం, సీఐటీయూ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మునిసిపల్ కార్యాలయం ముందు కొల్లాపూర్ ఎస్‌బీహెచ్ బ్యాంకు ముందు సీఐటీయూ జెండాలను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, సీపీఎం మండల కార్యదర్శి బి.శివవర్మలు ఆవిష్కరించారు. ఆవాస్ సంఘం జిల్లా నాయకులు సలీం, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు నీరజ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియర్ జిల్లా కార్యదర్శి మల్లేష్, హమాలీ సంఘం నాయకులు బురాన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

● **సీపీఐ ఆధ్వర్యంలో..**

కొల్లాపూర్ పట్టణంలో ఏఐటీయూసీ జెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్ఎండి.ఫయాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తుఫాన్, ట్రాలీ ఆటో యూనియన్, హమాలీ యూనియన్ జెండాలను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తప్పెట కిరణ్‌కుమార్, సీపీఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కుర్మయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎండి.యాసుఫ్, ఏఐటీయూసీ, హమాలీ యూనియన్, లారీ యూనియన్, ఎలక్ట్రిషియన్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు డి. ఈశ్వర్



అచ్చంపేటలో మే డే వేడుకలు జరుపుకుంటున్న సీఐటీయూ నాయకులు



పాలెంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు

కార్మికుల హక్కులను రక్షించుకోవాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.ఏసయ్య

పెద్దకొత్తపల్లి, మే 1 : కార్మిక రాజ్యం వచ్చినప్పుడే కార్మికుల పూర్తి హక్కులను రక్షించుకోగలుగుతామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ఏసయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఎం.దశరథంలు అన్నారు. బుధవారం కల్వకోల్ గ్రామంలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా పెద్దకొత్తపల్లి, కల్వకోల్, గంట్రావుపల్లి, చెన్నపురాంపల్లి గ్రామాల్లో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మికు లకు ద్రోహం చేసే విధంగా కార్మికుల చట్టాలన్నీ యాజమానులకు అనుకూలంగా మార్చిందన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను సైతం కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. సీపీఐ మండల కార్యదర్శి బి.శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు కుర్మయ్య, వెంకటస్వామి, కృష్ణయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి, నాయకులు చంద్రయ్య, రాజేందర్, రవీందర్, రాముడు, రవి, మల్లయ్య, గౌరమ్మ, సిద్దయ్య, ఎల్లమ్మ, బాలమ్మ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో జెండా ఎగురవేస్తున్న నాయకులు

ఇంటింటికి బీజేపీ ప్రచారం

వెల్దండ, మే1 : మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు చక్రవర్తిగౌడ్, ద్యాప రాంరెడ్డి, శ్రీధర్‌ప్రసాద్‌గౌడ్, సత్యనారాయణచారి తదితరులు ఉన్నారు.

చదువు ద్వారానే సమాజ అభివృద్ధి

తెలకపల్లి, మే 1 : చదువు ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతీ విద్యార్థి పట్టుదలతో చదివి విద్యలో మరింత ముందుకు సాగాలని నాగర్‌కర్నూల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు సీఎల్ఆర్ విద్యా సంస్థల్లోని ఆర్‌జీరెడ్డి సహకార జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధించి సంతోషి, వరలక్ష్మీ అనే విద్యార్థులను పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ కరస్పాండెంట్ వి.రాజమహేందర్ రెడ్డి, డైరెక్టర్లు జి.రాజేందర్‌రెడ్డి, సుఖజీవన్‌రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం.ప్రకాశ్‌రెడ్డి, అధ్యాపకులు భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ

ఊర్కొండ, మే 1: మండలంలోని పోలింగ్ కేంద్రాలను కల్వకుర్తి సీఐ నాగార్జున స్థానిక ఎస్సై వీరబాబుతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

'ప్రభుత్వ సర్టిఫైడ్ విత్తనాలే విక్రయించాలి'

బిజినేపల్లి, మే 1 : ఇన్‌పుట్ డీలర్లు, ఎరువుల, మందుల దుకాణందారులు ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన విత్తనాలు, క్రిమి సంహారకాలనే రైతులకు విక్రయించాలని ఎస్సై నాగశేఖర్ రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఆయా గ్రామాల్లోని ఇన్‌పుట్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో నిషేధించిన బీటీ 3 రకం పత్తి విత్తనాలను ఎవరైనా విక్రయించినట్లు గుర్తిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏడీఏ రమేష్‌బాబు, ఏవో నీతి రెడ్డి, ఇన్‌పుట్ డీలర్లు ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

అమ్రాబాద్, మే 1: పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడే పురస్కరించుకుని ఉపాధి హామీ కూలీలకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఫీల్డ్ అసిస్టెంట్ మోటమారి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో చదును చేస్తున్న కూలీలకు మజ్జిగ అందించినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తెలిపారు. గ్రామంలోని కొంతమంది దాతల సహకారంతో వేసవికాలం ముగిసే వరకు మజ్జిగను అందించనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు ఆనందు, చంద్రమౌళి, డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

వెల్దండ, మే 1 : గ్రామాల్లో ఉపాధి పనులు చేపడుతున్న కూలీలకు వసతులు సక్రమంగా అందేలా చూడాలని డీఆర్‌డీవో చిన్న ఓబులేషు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డీపీవో వి.కృష్ణతో కలిసి చిన్న ఓబులేషు హాజరై మాట్లాడుతూ ప్రతీ గ్రామం నుంచి 150 మంది కూలీలు వచ్చేవిధంగా చూడాలన్నారు. ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, ఏపీవో ఈశ్వర్, ఎంపీవో సునిత ఉన్నారు.

కేంద్ర మంత్రిని సన్మానించిన బీజేపీ నాయకులు

కల్వకుర్తి, మే 1 : కేంద్రమంత్రి మురుగన్‌ను పలువురు బీజేపీ నాయకులు బుధవారం కలిశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుకంటి రావేందర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బోడ నరసింహలు కేంద్ర మంత్రి మురుగన్‌ను, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిలను ఆమనగల్ పట్టణంలో సత్కరించారు.

బీజేపీ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర

కొల్లాపూర్, మే 1 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ గెలుపు కోరుతూ కొల్లాపూర్ పట్టణంలో బీజేపీ శ్రేణులు విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మునిసిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉ పాధ్యక్షుడు సందు రమేష్ మాట్లాడారు. బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కడ్తాల కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎల్లయ్య, బీజేవైఎం జిల్లా నాయకులు కాశిపురం మహేష్, మహిళా మోర్చా నాయకులు విజయలక్ష్మీ, భారతి, బీజేవైఎం నాయకులు పరమేశ్, పట్టణ అధ్యక్షుడు మెంటే శివకృష్ణ, పులి భరత్,బాలకృష్ణ, కుర్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లాపూర్ కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు

కొల్లాపూర్, మే 1 : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ఇన్‌చార్జి ప్రధాన జూనియర్ సివిల్ న్యాయాధికారి నడికొట్టు శ్రీనిధి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కొల్లాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.శ్రీహరి, ఉపాధ్యక్షుడు ఎస్.రామలక్ష్మమ్మ, కార్యదర్శి పి.గోవిందు, కోశాధికారి ఎస్.నిరంజన్, న్యాయవాదులు వి.ఉపేందర్, కే.మోహన్‌లాల్, వి.శ్రీనివాస్‌రావు, జేసీ.కుర్మయ్య, పి.బాలస్వామి, రేణుక, ఏపీపీ శిరీషలు హాజరయ్యారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

పెద్దకొత్తపల్లి, మే 1 : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం పెద్దకొత్తపల్లిలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ దండు నరసింహ అధ్యక్షత వహించారు.

● **ఎంపీగా గెలిపిస్తే సేవకునిగా పని చేస్తా**

నాగర్‌కర్నూల్ ఎంపీగా తనను గెలిపిస్తే సేవకునిగా పని చేస్తానని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వర్‌రావు, ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, జడ్పీటీసీ సభ్యురాలు గౌరమ్మ, కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాముయాదవ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు టి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.